# పేదల నాయకుడు వైఎస్‌ఆర్



ఐటీ వింగ్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ఆర్కే రోజా



కేక్ కట్ చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఇన్‌చార్జి కృపాలక్ష్మి

**నగరి:** మహానేత వైఎస్‌ఆర్ పేదలకు సేవ చేయడానికే పుట్టి, వారికి సేవ చేసే భాగంలోనే ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి అని మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మహానేత 76వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండు ప్రాంగణంలోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. అనంతరం మాజీ మంత్రి నివాస కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నేత వైఎస్‌ఆర్ అన్నారు. వైఎస్‌ఆర్ భౌతికంగా దూరమై పదిహేనేళ్లు దాటినా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమన్నారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం మాట్లాడుతూ 108, ఆరోగ్యశ్రీ అంటూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడు వైఎస్‌ఆర్ అన్నారు. మళ్లీ రాజన్న పాలనకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పోరాడాలన్నారు. రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, రూరల్ పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బీడీ భాస్కర్, వైస్ చైర్మన్ బాలన్, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, ఢిల్లీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుత్తూరులో..**

**పుత్తూరు:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో గూడుకట్టుకొన్న చిరస్మరణీయులని మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్‌ఆర్ సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి పేర్కొన్నారు. మహానేత వైఎస్‌ఆర్ 76వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం వైఎస్‌ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తండ్రి చూపిన బాటలోనే పయనించి సంక్షేమ పాలన అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏకాంబరం, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు దిలీప్ మొదలి, లోకనాథం(కుట్టి), చిరంజీవి, మనోహర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, మురళీయాదవ్, జయరామిరెడ్డి, నౌషాద్, లారీమోహన్, శివలింగం, నారాయణరెడ్డి, గంగయ్యనాయుడు, రాంబతయ్య, వేలాయుధం, గాంధీ, శివయ్య, చిన్నా, చక్రి, కడియాలనాయుడు, శేఖర్, బొజ్జయ్య, తడుకు లోకనాథం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

**నింద్రలో..**

**నింద్ర:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండలంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నాయకులు వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కేక్ కట్ చేశారు. కొప్పేడు, కర్పరవేడు, ఇరుగువాయి, నింద్ర జగనన్న కాలనీల్లో వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభ, ఎంపీటీసీ విజేష్, కోఆప్షన్ సభ్యుడు అనిల్, సర్పంచ్ బాబురెడ్డి, రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శి మేరీ, మండల కన్వీనర్ వేణురాజు, ముని కృష్ణరెడ్డి, శివలింగాచారి, చెంచమ్మ, చార్లి, వీరయ్య, రమేష్, సూర్యప్రకాష్, మోహన్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**వెదురుకుప్పంలో..**

**వెదురుకుప్పం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండలంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వెదురుకుప్పం, డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేవళంపేట, గంటావారిపల్లె గ్రామాల్లో వైఎస్‌ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సుకుమార్, మాజీ జెడ్పీటీసీ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం, ఎంపీపీ నాగరాణి, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి రామయ్య, బూత్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, పంచాయతీ వింగ్ ప్రధాన కార్యదర్శి గోవిందయ్య, నియోజకవర్గ కార్యదర్శి భీమశంకర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిరంజీవిరెడ్డి, గోవిందన్, కార్యదర్శి బొజ్జారెడ్డి, వాణిజ్య విహభాగం మండల అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, విద్యా విభాగం అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, మాజీ ఎంపీటీసీలు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ యువత అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పురుషోత్తం, నాయకులు షణ్ముగం రెడ్డి, ఉమాచంద్రారెడ్డి, వెంకటేశ్, చెంగల్రాయులు, అమర్‌నాథ్, విజయభాస్కర్, మునికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమేష్‌రెడ్డి, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

**పాలసముద్రంలో..**

**పాలసముద్రం:** మండలంలోని రాచపాల్యం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు అన్బులగన్, సర్పంచ్ అయ్యప్ప, మాజీ మండల కన్వీనర్ సుందరరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందరాజ్, మాజీ ఎంపీటీసీ మురళీ, లోకిదాస్, ఆనందన్, షణ్ముగరెడ్డి, నరసింహనాయుడు, బాబు, మనోహర్, రాజామణి, సిద్ధమండడి, యువరాజ్, గోపాల్, సురేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

**కార్వేటినగరంలో..**

**కార్వేటినగరం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెంకటరత్నం, జేజేలురెడ్డి, మోహనకుమారి, గిరిజ, సుమతి, అంబిక, మదన్‌కుమార్‌రెడ్డి, నందగోపాల్, రాజగోపాల్‌రెడ్డి, రఫీ, మున్న, మునిక్రిష్ణ, శోభన్‌బాబు, దాము, మురళీ, దనశేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గోపిశెట్టిపల్లిలో ఏర్పాటు చేసిన వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పెనుమూరులో..**

**పెనుమూరు(కార్వేటినగరం):** వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఎంపీపీ హేమలతారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కలవకుంట, తోకలచేను, గొడుగుమానుపల్లి, చిప్పారపల్లి, పెనుమూరు మండల కేంద్రాల్లో ఉన్న విగ్రహాలకు పూల మాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నదానం చేపట్టారు. ఎంపీపీ హేమలతారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, క్రిష్టారెడ్డి, నీలా పండరినాథ్, గిరిధర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగరాజపురంలో..**

**శ్రీరంగరాజపురం:** దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ రూపశిల్పి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం, 49 కొత్తపల్లిమిట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గం ఇన్‌చార్జి కృపాలక్ష్మి పాల్గొన్నారు. భారీ కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఉపాధక్షుడు గురవారెడ్డి, జిల్లా క్రియాశీలక కార్యదర్శులు విజయబాబు, కుప్పయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, మండల కన్వీనర్ మణి, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, నాయకులు జనార్దన్, బాబు, మణి, ముత్యాలు, జ్ఞానేంద్రరెడ్డి, సుధ, కోటిరెడ్డి బాబు, డిశంబర్‌శెట్టి, ముత్తుగన్, లోకయ్య, మహేష్, అమృతరాజ్, నీలమ్మ, రాజన్, హరిరెడ్డి, యోగనాందం, సుబ్బనాయుడు, సిద్దయ్య, శీనయ్య, మోహన్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



గోపిశెట్టిపల్లిలో..



మహానేత విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి



పుత్తూరు: నివాళులర్పిస్తున్న కుమారస్వామిరెడ్డి, పార్టీ శ్రేణులు



నింద్రలో వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు



వెదురుకుప్పం: పచ్చికాపల్లంలో..



వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పెనుమూరు మండలంలో వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు



కార్వేటినగరంలో వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

## యువతకు దైవం.. వైఎస్‌ఆర్

– రక్తదానం చేసిన 76 మంది యువకులు

**గంగాధరనెల్లూరు:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి యువతకు, విద్యార్థులకు దైవమని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, వైఎస్‌ఆర్ సీపీ జీడీ నెల్లూరు ఇన్‌చార్జి కృపాలక్ష్మి అన్నారు. వైఎస్‌ఆర్ భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో బతికే ఉన్నారని తెలిపారు. మంగళవారం గంగాధరనెల్లూరులో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్‌ఆర్ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కిశోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నారాయణస్వామి, కృపాలక్ష్మి ప్రారంభించారు. 76 మంది యువకులు రక్తదానం చేశారు. మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి , మాజీ సీడీసీఎంఎస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరకనెల్లూరు కోదండన్, సీనియర్ నాయకులు గుణశేఖర్ రెడ్డి, ముని రాజారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సురేంద్రరెడ్డి, ఏకాంబరం, స్థానిక సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, ఆర్టీఏ అధ్యక్షుడు ఢిల్లీ కుమార్, గోవింద రెడ్డి, వెంకటేష్ రెడ్డి, గణపతి, జ్ఞానేంద్ర, బాబు, జగదీష్, గోపి, శబరీష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో వైఎస్‌ఆర్ సీపీ నేతలు

### జగనన్నను సునామీని అడ్డుకోలేరు



మాట్లాడుతున్నా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**శ్రీరంగరాజపురం:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలోని మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి వస్తున్న మాజీ సీఎం జగనన్న జన సునామీని ఎవరు అడ్డుకోలేరని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పోలీసులతో నోటీసులు ఇప్పించడం దారుణమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

### సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా మదన్



**గంగాధరనెల్లూరు:** వైఎస్ ఆర్ సీపీ సోషల్ మీడియా చిత్తూరు జిల్లా కార్యదర్శిగా జీడీ నెల్లూరుకు చెందిన మదన్ నియమితులయ్యారు. వైఎస్‌ఆర్ సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి ఆదేశాలతో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి ఆశీస్సులతో తనకు ఈ పదవి వచ్చిందని, 2029లో జగనన్న సీఎం చేయడమే లక్ష్యంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని మదన్ తెలిపారు. మదన్‌ను పలువురు నాయకులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

### ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి



కొబ్బరి మొక్కలు నాటుతున్న డ్వామా పీడీ రవికుమార్, ప్రజా ప్రతినిధులు

**పాలసముద్రం:** ఉపాధిహామీ పథకంలో చేస్తున్న పనుల్లో నాణ్యత తప్పక పాటించాలని డ్వామా పీడీ రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన మొక్కలు నాటే పనులను ఆయన క్షేత్రస్థాయిల్లో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కొబ్బరి, మామిడి వంటి పండ్ల తోటల పెంపకం కూడా చేసుకోవచ్చన్నారు. ఉపాధిహామీ సిబ్బంది ప్రస్తుతం మొక్కలు నాటే పనులను చేయాలన్నారు. మండలంలో మంజూరైన 27 ఎకరాలు, కొబ్బరి, మామిడి తదితర పనులు పూర్తి చేయాలన్నారు. మస్టర్‌లో కొట్టివేతలు లేకుండా హాజరు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్, సర్పంచ్ గాలి మహేష్ బాబు, జెడ్పీటీసీ అన్బలగన్, ఎంపీటీసీ గోవిందరాజ్, ఏపీఓ మార్గెట్, ఈసీ రామమూర్తి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

### గ్రామాలు అభివృద్ధికి ప్రణాళిక

**పాలసముద్రం:** మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి చేయడానికి సూక్ష్మప్రణాళికలు చేపట్టాలని ఎంపీడీఓ సతీష్, తహశీల్దార్ అరుణకుమారి తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి గ్రామాలు అభివృద్ధి సూక్ష్మప్రణాళికపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీఓ సతీష్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాలపై మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ రిషివర్మ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### జిల్లా కమిటీలో మండల నాయకులకు చోటు



కృపాలక్ష్మిని కలిసిన జిల్లా నేతలు

**వెదురుకుప్పం:** వైఎస్‌ఆర్ సీపీలో మండలానికి రెండు జిల్లా స్థాయి పదవులు వరించాయి. ఇటీవల ప్రకటించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీలో పలువురికి స్థానం దక్కగా తాజాగా మరో ఇద్దరికి జిల్లా స్థాయి పదవులు వరించాయి. ఇందులో భాగంగా బూత్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్లవెంగనపల్లె గ్రామానికి చెందిన బొమ్మసముద్రం శివాజీ, పంచాయతీ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొమ్మయ్యపల్లె సర్పంచ్ చొక్కా గోవిందయ్యను నియమించారు. మంగళవారం పుత్తూరులోని గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మిని కలిసి సత్కరించారు. కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు.

### ఆశా కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలి




మాట్లాడుతున్న డాక్టర్ జయకుమార్

**పాలసముద్రం:** మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి తమ విధులను సక్రమంగా చేయాలని వైద్యాధికారులు మోహన్‌క్రిష్ణ, జయకుమార్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా కారకర్తలు, ఆరోగ్య సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

## పెండింగ్ పీఎఫ్ చెల్లించాలి



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న కోదండయ్య

**నగరి:** మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. నగరి మున్సిపల్ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయం ఆవరణలో ఆ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోదండయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి బుధవారం నిర్వహించే సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. నగరి మున్సిపాలిటీలో జనాభా పెరుగుదల అనుగుణంగా జనాభా ప్రాతిపదికన కార్మిక సంఖ్యను కూడా పెంచి పని భారం తగ్గించాలన్నారు. ఇంజినీరింగ్ విభాగం ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి, నాయకులు నాగరాజు, సతీష్, చినరాసు, దశరథ, సుబ్రహ్మణ్యం, వెంకటమ్మ, ఎల్లమ్మ, పార్వతి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 11 మందికి నోటీసులు



మాజీ జెడ్పీటీసీకి నోటీసు అందజేత

**వెదురుకుప్పం:** మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటన నేపథ్యంలో వెదురుకుప్పం పోలీసులు ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనకు వెళ్లకూడదంటూ 11 మందికి నోటీసులు అందజేశారు.

## అక్రమ కేసులు కట్టడం దారుణం



సీఐ హనుమంతప్పకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్ ఆర్ సీపీ నాయకులు

**కార్వేటినగరం:** వాస్తవాలను పరిశీలించకుండా గంగాధరనెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త కృపాలక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేయడం దారుణమని వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ ఇన్‌స్టా అకౌంటే లేనివారు పవన్‌కళ్యాణ్‌పై ఏదో పోస్టు చేశారని జనసేన నాయకులు అభియోగం మోపడం దారుణమని అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం కుమార్తెపై జనసేన నాయకులు చేసిన ఫిర్యాదుపై పూర్వాపరాలను విచారించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐ హనుమంతప్పకు వినతిని అందించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణయాదవ్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, స్థానిక సర్పంచ్ ధనుంజయవర్మ, శేషాద్రి, తౌకీర్‌ఖాన్, రఫీ, వెంకటరత్నం, మురళీ, రఫీ, శోభన్‌బాబు, అమీద్,రాజ, మురళీకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సుందర్‌రాజ్‌కు ఘనసన్మానం



సుందర్‌రాజ్‌ను సన్మానిస్తున్న మండల నాయకులు



సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



తౌకీర్‌ఖాన్‌ను సన్మానిస్తున్న నాయకులు

**కార్వేటినగరం:** వైఎస్‌ఆర్ టీయూసీ కార్యదర్శిగా నియమితుడైన వి.సుందర్‌రాజ్(ఆదామ్)ను మంగళవారం నాయకులు ఘనంగా సన్మానించారు. పదవిని అప్పగించిన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, నియోజకవర్గ సమన్వయకర్తకు కృపాలక్ష్మికి, మండల కన్వీనర్ శేఖర్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు. మండల నాయకులు సుందర్‌రాజ్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, చందురాజు, మురగయ్య, వెంకటరత్నం, ధనశేఖర్‌యాదవ్, కృష్ణయ్య, మురళీ ,శేఖర్, గిరిజ, అంబిక, మోహనకుమారి, రాజగోపాల్‌రెడ్డి, నందగోపాల్, పట్నం ప్రభాకర్‌రెడ్డి, మునికృష్ణ, శివప్రకాష్, రఫీ పలువురు పాల్గొన్నారు.

**జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శికి..**

**కార్వేటినగరం:** జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా నియమించిన కార్తీక్‌రెడ్డిని మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తానని కార్తీక్‌రెడ్డి తెలిపారు.

**తౌకీర్‌ఖాన్‌కు..**

**కార్వేటినగరం:** చిత్తూరు జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తౌకీర్ ఖాన్‌ను మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మండల నాయకులు మంగళవారం శాలువాలు కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## ఉత్తమ విద్యార్థులకు చేయూత

**గంగాధరనెల్లూరు:** ఉత్తమ మార్కులు సాధించే తూగుండ్రం విద్యార్థులకు ప్రతి ఏటాతోడ్పాటు అందిస్తానని సెల్‌కాన్ కంపెనీ ఎండీ గురుస్వామినాయుడు అన్నారు. సెల్‌కాన్ మొబైల్ కంపెనీ ఎండీ గురుస్వామినాయుడు చదువుకున్న తూగుండ్రం హైస్కూల్లో మంగళవారం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు కృష్ణమనాయుడు, బాలాజీ మొబైల్స్ యజమాని వెంకటేష్‌నాయుడులతో కలిసి విద్యార్థినులు నీలిమ, పూజ, రక్షిత, హిమబిందులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.


## విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

**పుత్తూరు:** కేబీఆర్‌పురం బీసీ కాలనీకి చెందిన ఎం.లక్ష్మీపతి తన కుమార్తె సోమవారం రాత్రి నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సీఐ సురేంద్రనాయుడు తెలిపారు. ఫిర్యాదు మేరకు తన కుమార్తె పుత్తూరులో ఇంటర్మీడియట్ చదువుతోందని తెలిపారు. ఈనెల 7వ తేదీ రాత్రి తన కుమార్తె ఇంట్లో లేనట్లు గుర్తించి, 8వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతికి చెందిన చరణ్ అనే వ్యక్తి తన కుమార్తెను తీసుకెళ్లి ఉంటాడన్న అనుమానం వ్యక్తం చేశారు.

**మరో ఘటనలో..**

పుత్తూరు పట్టణంలోని పాత తిరుపతి రోడ్డులో నివాసం ఉండే జి.ఉదయ్‌కుమార్ తన కుమారుడు జి.ఆకాష్(20) సోమవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సీఐ సురేంద్రనాయుడు తెలిపారు. చెన్నైలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్న ఆకాష్ పుత్తూరుకు వచ్చి, మామిడి పండ్లు తీసుకొస్తానని చెప్పి వెళ్లి, తిరిగి రాలేదు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఉచితంగా పామాయిల్ మొక్కలు



ఆయిల్ పామ్‌పై అవగాహన కార్యక్రమంలో రైతులు, అధికారులు

**నింద్ర:** రైతులకు వంద శాతం రాయితీపై పామ్ అయిల్ మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు ఉద్యానవన అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పామాయిల్ సాగుపై అవగాహన కల్పించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ అయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు 143 మొక్కలు వంద శాతం రాయితీపై ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాటికి కావాల్సిన డ్రిప్, వర్మీ కంపోస్టు రాయితీలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నిర్వహించిన సర్వేలో 29 మండలాల్లో 6 మండలాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని 3ఎఫ్ కంపెనీ మేనేజర్ విజయప్రసాద్ పేర్కొన్నారు. ఈ పంటలు సాగు చేయడంతో ఆదాయం స్థిరంగా ఉంటుందని, 30 సంవత్సరాలు వరకు ఆదాయం వస్తుందని అన్నారు. అనంతరం 23 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ వెంకటమురళి, సర్పంచ్ బాబురెడ్డి, చంద్రశేఖర్, సిబ్బంది సురేష్, కుప్పయ్య, వ్యవసాయాధికారి తులసీరాం, పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.